మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 7 మే 2024 పేజీలు 8

- మల్లు కుటుంబ ఆస్తులపై పోస్టింగ్‌లు
- అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధమంటు విమర్శలు
- అఫిడవిట్‌లో లెక్కలు చీకటి సామ్రాజ్యమెలా?
- స్క్రూటినీలో ఎందుకు ప్రశ్నించలే?
- మల్లుపై దాడిలో మైలేజీ ఎవరికి?

# ఆస్థుల లొల్లి



మల్లు రవిపై ప్రత్యర్థి పోస్టింగ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దళితులు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యంతో అంబేద్కర్ రాజ్యాంగంలో ఎస్సీ రిజర్వేషన్లు పొందుపర్చారు. ఐతే ఈ ఎదుగుదల అవినీతి అక్రమాలు, తప్పుడు విదానాలతో సాధ్యం చేసుకోవడాన్ని ఏ ఒక్కరూ అంగీకరించరు. ఆలాంటి పరిస్థితులే ఉంటే ఖచ్చితంగా దాన్ని తప్పు పడ్తు ఎత్తిచూపుతూ ప్రజల్లో చైతన్యంతీసుకురావడంలో ఎలాంటి అభ్యంతరం ఎవ్వరికీ ఉండబోదు. సుదీర్ఘరాజకీయం చరిత్ర, ఉన్నత విద్య, కుటుంభ రాజకీయ నేపథ్యంకల్గిఉండి ప్రస్తుత ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీనుండి పోటీ చేస్తున్న మల్లు రవి కుటుంభ సభ్యుల వ్యాపారాల గురించి సోషల్ మీడియాలో ప్రత్యర్థులు పెట్టిన పోస్టింగ్‌లు హాట్‌టాపిక్‌గా మారాయి. ఇవి తప్పుడు ఆస్థులు ఐతే ఆతప్పులేంటో వివరించాలి. న్యాయపరంగా పోరాడాలి కానీ కేవలం ఒకదళిత కుటుంభం ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదగడమే నేరంగా చిత్రీకరించేందుకు ఆదే సామాజిక వర్గానికి చెందిన వారే ప్రయత్నించడం అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కినట్ల కాదా అన్న ప్రశ్న ఉదయిస్తున్నది. మల్లురవి చీకటి ఆర్థిక సామ్రాజ్యం అంటూ పోస్టింగ్‌లు ఎన్నికల అఫిడవిట్‌లో చూపించలేదా? చూపితే చీకటి సామ్రాజ్యం ఎలా అవుతుంది? చూపకపోతే స్క్రూటినీలో ఎందుకు ప్రశ్నించలేకపోయారు?

- ఎంపి ఎన్నికల ఘట్టం క్లైమాక్స్‌కు

2లో

# లోక్‌సభ ఎన్నికల కౌంట్‌డౌన్



- ఇక వారం రోజులే గడువు
- స్పీడ్ పెంచిన రాజకీయ పక్షాలు
- హెూరా హెూరీ ప్రచారంలో గెలుపు ఎవరిదో...?

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారం హెూరా హెూరీగా కొనసాగుతుంది. ఈ నెల 13వ తేదీన ఎన్నికల పోలింగ్ జరగనుండడంతో కౌంట్‌డౌన్ ప్రారంభం అయింది. ఇక ప్రచారానికి సరిగ్గా వారం రోజులే మిగిలి ఉంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాలలో ఎంపి అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ప్రచారం సాగిస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌యస్ పార్టీలు ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఆయా పార్టీల ఎన్నికల మానిఫెస్టోతోపాటు వ్యక్తిగత ఆరోపణలు దూషనలతో అభ్యర్థిలు ఎవరికి తోచిన విధంగా వారు ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థులపై విమర్శనాస్త్రలు స్పందిస్తున్నారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో పార్టీ అభ్యర్థులు ప్రచారంలో మరింత వేగం పెంచారు. ఇక 5 రోజులే మిగిలి ఉండడంతో ప్రముఖుల పర్యటనలకు ప్రధాన్యత ఇస్తున్నారు. ఇటు మహబూబ్‌నగర్, లోక్‌సభ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా

మిగతా 2లో

# రేవంత్ రెడ్డిలాగా అబద్ధాలు చెప్పి ఓట్లు అడగను

- గురుకులాల కార్యదర్శిగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాను
- ఎంపీగా గెలిపిస్తే నాగర్‌కర్నూల్ ప్రాంతాన్ని అన్నిరంగాల్లోఅభివృద్ధి చేస్తా
- డా.ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అధికారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాగా అబద్ధాలు, మోసపూరిత హామీలు ఇచ్చి ఓట్లు అడగనని,నిజాలు మాత్రమే ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతానని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ భారాస అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం వనపర్తిలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్‌లో మాదిగల రాజకీయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదిగల ఆత్మగౌరవ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గురుకులాల కార్యదర్శిగా కేసీఆర్ ప్రోత్సాహంతో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు ఎదిగేలా తీర్చిదిద్దానని తెలిపారు. గురుకులాల్లో చదివిన విద్యార్థులు పైలట్లుగా, ఇంజనీర్లుగా, నౌకలు నడిపే కెప్టెన్లుగా తయారు చేశానని తెలిపారు. డా.బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు అనే వజ్రాయుధంతో పేదల బతుకులు మార్చాలనే దృఢ సంకల్పంతో రాజకీయాల్లోకి ప్రవేశించానన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా నిస్వార్థంగా సేవ చేస్తానని హామీ ఇచ్చారు. బిజెపి కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తే, రాజ్యాంగం

మిగతా 2లో

### స్థానికేతరుడు మల్లు రవిని ఓడించాలి : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

నాగర్ కర్నూల్ ప్రాంతంలో స్థానికేతరులు ఎంపీగా పోటీ చేస్తే ప్రజలు గెలిపించారని అన్నారు. ఖమ్మంకు చెందిన మల్లు అనంత రాములు, మల్లు రవిని రెండు సార్లు ఎంపీగా,నంది ఎల్లయ్యను ప్రజలు గెలిపించారని గుర్తు చేశారు. స్థానికుడు తుంగభద్ర, కృష్ణా నదుల మధ్య ఇసుకలో అక్షరాలు దిద్దిన విద్యావంతుడు, పేద ప్రజల కోసం ఉన్నత ఉద్యోగాన్ని వదిలిన ప్రవీణ్ కుమార్‌ను కుల, మతలకు అతీతంగా ఎంపీగా గెలిపించాలని కోరారు. ప్రవీణ్‌కుమార్ లాంటి వ్యక్తిని పార్లమెంట్ కు పంపితే పార్లమెంటుకే గౌరవం పెరుగుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు రైతుబంధు రావడంలేదని అన్నారు. సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోయి, కరెంటు కష్టాలు మొదలయ్యా అని విమర్శించారు. మాదిగలంతా ఏకగ్రీవంగా కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.



## పార్లమెంటు ఎన్నికలలో వినియోగించి ఈవీఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### - జిల్లా ఎన్నికల అధికారి బి.ఎం సంతోష్



**ఎర్రవల్లి మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా సోమవారం జిల్లాకేంద్రంలోని ఆలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి చౌరస్తా ఏకశిలా పాఠశాలలో పిఓ, ఏపీఓ, ఓపిఓ లకు ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాల్లో శిక్షణ పొందిన పి.ఓ , ఏ.పి.ఓ, ఓ.పి. ఓలు పోలింగ్ బూత్‌లలో సమర్థవంతంగా ఎన్నికల విధులను నిర్వర్తించాలన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లచే నివృత్తి చేసుకోవాలని, శిక్షణ తరగతులను పూర్తిగా అర్థం చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై పరిపూర్ణమైన అవగాహనను పెంపొందించుకోవాలన్నారు. ఇది వరకు ఎన్నికల విధులు నిర్వహించిన వారు సైతం ట్రైనింగ్ క్లాసులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల గురించి స్పష్టంగా తెలుసుకోవాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఎన్నికల విధులకు సంబంధించిన నియమ నిబంధనలతో కూడిన పూర్తి మెటీరియల్ ను అందించడం జరిగిందని, జాగ్రత్తగా విధులు నిర్వర్తిస్తే ఎలాంటి తప్పులకు ఆస్కారం ఉండదని అన్నారు. ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ ఉదయం చేపట్టాలని తెలిపారు. మాక్ పోల్ నిర్వహించిన తరువాత తప్పనిసరిగా ఇన్ఫర్మేషన్ మొత్తం క్లియర్ చేసుకోవాలని, పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాలలో పాటించాల్సిన నిబంధనలు, కంట్రోల్ యూనిట్, వివిప్యాట్ లను సీల్ చేయడం, ఈ.వి.యం.లు,వివి ప్యాట్ ల ఉపయోగం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పని తీరు, తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రామ్ చందర్, తహసీల్దార్లు, ప్రిసైడింగ్ అధికారులు, సహయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర ప్రెసిడింగ్ అధికారులు ఉన్నారు.

## కౌంట్‌డౌన్

(మొదటి పేజీ తరువాయి)

ఎఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు డా॥ చల్లా వంశీచంద్‌రెడ్డి, బిజెపి నుండి జాతీయ ఉపాధ్యాక్షురాలు డికె అరుణ, బిఆర్‌యస్ తరపున సిట్టింగ్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా డా॥ మల్లు రవి, బిజెపి అభ్యర్థిగా భరత్ కుమార్, బిఆరయస్ నుండి ఆర్‌యస్ ప్రవీణ్ కుమార్‌లు పోటీ చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాల పరిధిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఇప్పటికే ఎంతోమంది ప్రముఖులు వచ్చి వెళ్ళారు. ఈ నెల 10వ తేదీన స్వయంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ నారాయణపేట బహిరంగసభలో పాల్గోనటానికి వస్తున్నారు. బిజెపి తరపున కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఉత్తరఖండ్, గుజరాత్ ముఖ్యమంత్రులు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌లు బిజెపి అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. తాజాగా ప్రధానమంత్రి బహిరంగసభను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు శ్రమిస్తున్నారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బిజెపి అభ్యర్థి డికె అరుణకు మద్దతుగా సుదర్శన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విస్తృత కార్యకర్తల సమావేశానికి బిఎల్ సంతోష్ హాజరై దిశ నిర్దేశం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే ఆ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ, అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి మద్దతుగా జరిగిన ఎన్నికల బహిరంగసభలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీతోపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా భాగస్వాములు అయ్యారు. ఇప్పటికే సిఎం రేవంత్ తన సొంత జిల్లా మహబూబ్‌నగర్‌పై ఫోకస్ పెట్టి అరడజన్ సార్లు ఈ జిల్లాలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. డిప్యూటి సిఎం బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు ఎవరికి వారుగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తలమునకైలయ్యారు. అలాగే బిఆర్‌యస్ తరపున ఆ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తప్పిస్తే చెప్పుకోదగ్గ పెద్ద లీడర్ ఎవ్వరు హాజరు కాలేరు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బిఆర్‌యస్ రోడ్‌షోలో కెసిఆర్ దర్శనమిచ్చి వెళ్ళగా ఆ తరువాత మన్నె శ్రీనివాస్ రెడ్డి సొంతంగా ప్రచారం నిర్వహించుకుంటున్నారు. అయితే అన్ని పార్టీలు ఫోకస్ పెట్టిన మహబూబ్‌నగర్ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాల్లో జరగబోయే ఎన్నికల్లో హేమాహేమీలు తలబడుతున్న నేపథ్యంలో చివరికి గెలుపు ఎవరిదో అని ఉత్కంఠ నెలకొంది.

## బాల్య వివాహాలు అరికట్టాలి




**మక్తల్ మేజర్‌న్యూస్:** జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం మక్తల్ మండల కేంద్రంలో మున్సిపల్ వర్కర్స్ తో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డిహెచ్‌ఈడబ్ల్యూ సభ్యులు అనిత, రేణుక మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, సమాజంలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించేలా ఎదగాలని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలని అన్నారు. బడి మధ్యలో మానేసిన ఆడపిల్లల కోసం దూరవిద్య ఉంటుందని, అనాధల కోసం వృద్ధాశ్రమం, పిల్లల కోసం నారాయణపేట జిల్లాలో చిల్డ్రన్ హోమ్ ఉందని, మహిళల సమస్యలను పరిష్కరించడానికి సఖి సెంటర్ ఉంటుందని తెలియజేశారు. బాల్యవివాహాలు చేయకూడదని చేసిన వారికి కఠిన శిక్షలు ఉంటాయని, బాలకాలుర్మికులు ఉండకూడదని వివరించారు. లేబర్ కార్డు అందరూ తప్పనిసరిగా తీసుకోవాలని దాని వలన చాలా ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు కృష్ణ,మారెప్ప, యాదయ్య, మునెమ్మ, అంజమ్మ పాల్గొన్నారు

## సాయిరామ్ పూజ కార్యక్రమంలో పాల్గొన్న బిసి వెల్ఫర్ అధికారి



**నారాయణపేట మేజర్‌న్యూస్:** సత్యసాయి బాబావారి మాత ఈశ్వరాంబ దినోత్సవం సందర్భంగా మందిరంలో స్వామివారికి పూజ మంగళహారతి అనంతరం బస్టాండ్ లో గల చలివేంద్రం నందు మజ్జిగ వితరణ జరిగినది ఇట్టి కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణమాచారి సాయిరాం, కంసాన్పల్లి మల్లికార్జున్, గోపీనాథ్ రావు, ఆనంద్ చారి, బి వి ఎన్ రెడ్డి మరియు మహిళలు విరుజా,సుగమ్మ,లలితచిన్నారులురియా,మాధురి స్వామివారిసేవలో పాల్గొన్నారు

## ఆస్థుల లొల్లి

(మొదటి పేజీ తరువాయి)

చేరుకుంటున్న తరుణంలో ప్రదాన రాజకీయ పక్షాలు రాజకీయ ప్రత్యర్థులపై విమర్శల దాడి ముమ్మరం చేశాయి.ఏ ఎన్నికలల్లో అయిన ఇది సర్వసాధారణం. రాజకీయ పార్టీలు, నేతలు ఇచ్చిన హామీలు వాటి సాధ్యాసాధ్యాలు, హామీలు నెరవేర్చడంలో వైఫల్యాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, ఆక్రమణలు, అక్రమ సంపాదనలు, భూదందాలు లాంటి అంశాలు ప్రజలకు తెలిసే విధంగా విమర్శలు ఉండటంలో తప్పేంలేదు. ఇలాంటివి ప్రజలు తెల్సుకునే హక్కు మంచి చెడులు ఆలోచించి ఓట్లు వేసే బాధ్యత కూడా ఉంది. ఇదే క్రమంలో అభ్యర్థులు తాము నామినేషన్ వేసే సమయంలో సమర్పించే అఫిడవిట్‌లో నేరాలు, ఆస్థులు తదితర వివరాలలో ఏదైనా పొరపాట్లు ఉంటే వాటిని ఎత్తి చూపడం కోర్టులో కేసులు వేయడం కూడా సర్వసాధారణం. అలా కాకుండా ఆత్మస్థుతి పరనిందే లక్ష్యంగా చేసే విమర్శలు స్రుతి మించితే వికటించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థుల విషయంలో పరస్పరం చేసుకుంటున్నకొన్ని విమర్శలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి. తాజాగా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డా.మల్లురవి కుటుంభ సభ్యులకున్న వ్యాపారాలు ఆస్థులపై గత కొద్దిరోజులుగాపెడుతున్న పోస్టింగ్‌లు పెట్టే ప్రత్యర్థులకు లాభం ఎంత నష్టం ఎంత అన్న విషయం కూడా చర్చనీయాంశంగా మారింది. ఆశతో వచ్చాడు ఆశయంతోకాదు అంటూ, దోచుకోవడానికి వచ్చాడంటూ మల్లు రవికి సంబందించిన ఇంటి ఫోటోలు, ఆయన సతీమణి, ఇతర కుటుంభ సభ్యులపేరున ఉన్న వ్యాపారాల వివరాలను సోషల్ మీడియా ద్వారా వైరల్ చేస్తున్నారు. ఇందుకు ప్రతిగా వార్డు కౌన్సిలర్ అయితేనే లక్షలు కోట్లు వెనకేసుకుంటున్న తరుణంలో సుదీర్ఘరాజకీయ చరిత్ర, కుటుంభం విద్యాపరంగా ఆర్థికంగా ఎదిగిన మల్లుది సక్రమ సంపాదనే తప్ప అక్రమంఎలా అవుతుంది అంటూ పోస్టింగ్‌లు పెడుతున్నారు.

***అంబేద్కర్ ఆశయాలకు విరుద్దంగా..*** అట్టడుగుకు నెట్టి వేయబడ్డ దళితులు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలన్న ఆశయంతోనే డాక్టర్ అంబేద్కర్ రిజర్వేషన్లను కల్పించారు. అందులో భాగంగానే నాగర్‌కర్నూల్ పార్లమెంటు స్థానం ఎస్సీలకు రిజర్వ్ అయింది. ఉపకులాలు ఏవైనా పోటీ అర్హత మాత్రం ఎస్సీలకే అన్నది జగద్విదితం. ఈ రిజర్వేషన్లను అడ్డుపెట్టుకుని అక్రమాలకు పాల్పడితే అఫిడవిట్‌లో తప్పుడుసమాచారం ఇస్తే ఖచ్చితంగా విపక్షంగా ప్రశ్నించవచ్చు. తమ అభ్యంతరాలను స్క్రూటిని సమయంలో రిటర్నింగ్ అదికారి ముందు వెల్లడించడం ,న్యాయస్థానాన్ని ఆశ్రయించ వచ్చు కానీ మల్లు రవి కుటంభ ఆస్థులవ్యవహారంలో ఇలాంటి వేవీ చేయకుండా కేవలం ఆస్థులు కల్గిఉన్నాడంటూ ఆయన సతీమణి, కుమారిడి వ్యాపార సంస్థల పేర్లుప్రేమింగ్ చేస్తూ పోస్టింగ్‌లు ఇవ్వడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. వైద్యవిద్యనభ్యసించి డాక్టర్‌గా పనిచేసి రాజకీయాల్లోకి వచ్చి రెండు సార్లు ఎంపిగా, ఒక పర్యాయం ఎమ్మెల్యేగా గెలిచి, నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా తానుఓడినా గెలిచినా కాంగ్రెస్ లోనే కొనసాగుతున్న వ్యక్తి, కుటుంభ పరంగా కూడా తనసోదరులు ఉన్నత విద్య, రాజకీయ నేపథ్యం కల్గిన వ్యక్తి.కుటుంభం పెరిగి, విద్యావంతులై వివిధ రంగాల్లో వారి స్కిల్స్ పెంచుకుని వృత్తి వ్యాపారరంగాలలో విస్తరించి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగాకుటుంభం ఆర్థికంగా ఎదగితే అదినేరమన్నట్లు చూయించేందుకు జరుగుతున్న ప్రయత్నాలు కేవలం రాజకీయంగా విషం చిమ్మడం తప్ప విశేషం ఏంఉందన్న విమర్శలకు దారితీస్తున్నాయి. గడిచిన దశాబ్ద కాలంగా మల్లు రవి ఎలాంటి పదవుల్లో లేడు నిజంగా ఆయన, ఆయన కుటుంభం అక్రమాలకుపాల్పడి సంపాదన ప్రోగు చేసుకుని ఉంటే ఏ ఒక్కరోజూ అప్రస్థావన రాలేదు. ఎలాంటి ఆరోపణలు గానీ అందుకు సంబందించిన విచారణలు ఏవీ జరగలేదు. ప్రస్తుతం ప్రత్యర్థులుగా ఉన్న రెండు రాజకీయ పార్టీలే గత పదేళ్లుగా అధికారంలో ఉన్నాయి. ఈ కాలంలో మల్లు రవిని దోషిగా చూపి ఉంటే దానికి కొనసాగింపుగా నేడు ఈ ఆస్థుల ఆరోపణలు చేసి వుంటే ప్రజలు కొంత మేర నమ్మే వారేమో కానీ అలా చేయకుండా కేవలం పోలింగ్ దగ్గరపడ్తున్న తరుణంలో ఇలాంటి వ్యక్తి గత ఆరోపణలకు దిగడం వల్ల ప్రజల్లో మైలేజీ వచ్చేది మల్లుకా? ఆయన ప్రత్యర్థులకా అన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## అబద్ధాలు చెప్పి ఓట్లు అడగను

(మొదటి పేజీ తరువాయి)



రద్దవుతుందని అన్నారు. రాజ్యాంగం రద్దు అయితే పేదల బతుకులు చీకటి యుగంలోకి వెళ్తాయన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలపై అత్యాచారాలు, దాడులు, హత్యలు అధికమయ్యాయని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేస్తానని బిజెపి హామీ ఇస్తే ఎమ్మార్పీఎస్ నాయకులు బిజెపికి మద్దతిస్తున్నారు, కానీ దళితులపై వివక్ష చూపుతున్న పార్టీ బిజెపియేనని అన్నారు. మణిపూర్ లో మహిళలపై దాడి చేసి నగ్నంగా ఊరేగించిన చరిత్ర బీజేపిదని విమర్శించారు. మాదిగల ఆత్మీయ సభ ఏ కులానికి కూడా వ్యతిరేకం కాదని, మాదిగలంతా రాజకీయంగా ఏకమై రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు వేసి, చట్టసభల్లోకి అడిగిడాలని కోరారు. తనను ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత సమస్యలపై పార్లమెంటులో గలంవిప్పి, దశాబ్దాలుగా నెలకొన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.

***– ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలి : మాజీ ఎంపీ రాల చంద్రశేఖర్ రెడ్డి***



గురుకులాలను దేశంలో ఎక్కడా లేని విధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించి లక్షలాదిమంది ఉన్నతంగా తీర్చిదిద్దిన వ్యక్తి ప్రవీణ్ కుమార్ ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరుపై ఉందని అన్నారు. ఆయన ఎంపీగా గెలిస్తే ఈ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి హామీ కల్పిస్తారని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ వద్దకు హామీలుగా మిగిలాయి తప్ప, ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు.ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే భారాసకు ఓటు వేయాలని కోరారు.ఈ సందర్భంగా పలువురు బీఎస్పీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సభలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ రంగినేని అభిలాష్ రావు, మాదిగ ఐక్య వేదిక నాయకులు నాయకులు మంగి విజయ్,గోవర్ధన్, గాయకుడు గిద్దె రామనరసయ్య తదితరులు పాల్గొన్నారు

## కష్టపడితే ఐదేళ్ళు మనవే

### – శక్తి కేంద్రాల ముఖ్యనాయకుల సమావేశంలో బిఎల్ సంతోష్



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి ఇక మిగిలింది 5 రోజులే అని కష్టపడితే ఐదేళ్ళు మనవేనని బిజెపి జాతీయ సంఘటన కార్యదర్శి బిఎల్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సుదర్శన్ ఫంక్షన్‌హాల్‌లో దేవరకద్ర, మహబూబ్‌నగర్, జడ్చర్ల శక్తి కేంద్రాల ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్య నాయకులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా




సంతోష్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు చొరువ తీసుకొని పనిచేయాలని కోరారు. ప్రజల్లో ఉన్న వేవ్‌ను ఓటు బ్యాంకుకు ఉపయోగపడేలా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం కార్యకర్తలు, శక్తికేంద్రాల ఇన్‌ఛార్జిలకు ఆయన దిశ నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరిని కలిసి ఓట్లు అడగాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి అభ్యర్థి డికె అరుణ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరికలు



**ఎర్రవల్లి మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా సోమవారం గద్వాల పట్టణం డికె బంగ్లాలో అల్లంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం నక్కలపల్లి గ్రామం నుండి మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి జాయిన్ అవ్వడం జరిగింది టీ మహీందర్ ఆయన అనుచరులతో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జాయిన్ కావడం జరిగింది.ప్రధాని నరేంద్ర మోడీ గత పది సంవత్సరాల నుంచి చేసిన అభివృద్ధిని చూసి, రామ మందిర నిర్మాణం, పేదలకు ఉచిత బియ్యం వంటి అభివృద్ధి పనులను చూసి బిజెపి పార్టీలో జాయిన్ అవ్వడం జరుగుతుంది అన్నారు కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ మధు, శ్రీనివాసులు, విజయ్, మద్దిలేటి, రాముడు, రవి, గోపాల్, సీతారాములు నక్కలపల్లి బూత్ అధ్యక్షుడు రాకేష్ మునగల బూత్ అధ్యక్షుడు కురువ నాగేంద్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎగ్ బోటి, జిల్లా ఉప అధ్యక్షులు కేకే రెడ్డి, రాష్ట్ర %ంఎ% మోర్చా కార్యవర్గ సభ్యులు మాదన్న, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ తిరుమల్ అలంపూర్ నియోజకవర్గ మండల అధ్యక్షులు, మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి ఆధార్ తప్పనిసరి



**మనవపాడు మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆధార్ నమోదు సూపర్వైజర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ ఆధార్ కార్డు ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఆధార్ నమోదు కేంద్రంలో కొత్త ఆధార్ కార్డులు, ఆధార్ కార్డులో ఫోన్ నెంబర్లు అప్డేట్, బయోమెట్రిక్, ఆధార్ కార్డులో పుట్టిన తేదీ మార్పులు, పేరు మార్పు, చిరునామా మార్పు, ఆధార్ లో తప్పులు సవరణ, మొదలుగు సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆయా సవరణలకు సంబంధించిన ధ్రువ పాత్రలు తీసుకొని రాగలరని తెలిపారు.

## పోలీస్ తనిఖీల్లో పట్టుబడ్డ మధ్యం



**నారాయణపేటటౌన్, మేజర్‌న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట పోలీసులుటౌన్‌లో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుంటే కోటకొండ కు చెందిన లక్ష్మీకాంత్ గౌడ్ అనే వ్యక్తి అక్రమంగా మద్యం తీసుకెళ్తుంటే పేట పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా అట్టి మద్యం 16.560 లీటర్లు, వాటి విలువ 18,216/- రూపాయలు అని అక్రమంగా మద్యం తీసుకెళ్తున్న లక్ష్మీకాంత్ గౌడ్ పై సిఐ శివ శంకర్ ఆదేశాల మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమంగా మద్యం, నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువులు రవాణా చేయరాదని ఒకవేళ చేస్తే అలాంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## వాహనం డి : మహిళా మృతి

**ఎర్రవల్లి మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోసోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది ఇటిక్యాల ఎస్ఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి రాయచూరు జిల్లా పాత మల్ల బాధి గ్రామానికి చెందిన సుజాత అలియాస్ ఈరమ్మ 30 ఎర్రవల్లి మండల కేంద్రంలో పాత సామాను ఏరుకుంటూ బిక్షాటన చేస్తూ జీవనం కొనసాగి స్తూ ఉండేది ఎన్ హెచ్ 44 రోడ్డు దాటుతున్న సమయంలో ప్రమాదం జరిగింది మృతురాలికి ముగ్గురు ఆడపిల్లలు ఒక అబ్బాయి ఉన్నారు మృతురాలి అన్న ఫిర్యాదు మేరకు ఇటిక్యాల ఎస్ఐ వెంకటేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు తెలిపారు

# కాంగ్రెస్ గెలుపుతో రాష్ట్రంలో బిఆర్ఎస్ కనుమరుగు

### - రాహుల్ గాంధీని ప్రధానిని చేయటమే లక్ష్యంగా పనిచేద్దాం

### - విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో మంత్రి జూపల్లి



**పానగల్ మేజర్‌న్యూస్:** పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయమని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం పానగల్ మండలంలోని బుసిరెడ్డిపల్లి గ్రామంలో సింగిల్ విండో డైరెక్టర్ ఉస్మాన్ ఏర్పాటుచేసిన నూతన రైస్ మిల్ ను మంత్రి జూపల్లి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో కారు పార్టీ కాలీ అవుతూ వస్తుందని పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పుతో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే 10 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని దోచుకుతిన్న బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు కావటం ఖాయమన్నారు. పార్లమెంటు ఎన్నికల సమరం చివరి దశకు చేరుకుందని అందుకోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయటమే లక్ష్యంగా ఎంపీ అభ్యర్థుల విజయం కోసం శ్రమించాలని పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ మల్లు రవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు గ్రామాలలో నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తూ రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలు అందించబోయే పథకాలను వివరించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే తెలంగాణ ప్రజల సంక్షేమం జరుగుతుందని, ఇతర పార్టీల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని తెలపాలన్నారు, కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి, మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి వివిధ గ్రామాల పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





***గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి..*** రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుఅన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి మద్దతుగా సోమవారం మండల పరిధిలోని తెల్ల రాళ్లపల్లి తండాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జబ్బార్ తో కలిసి ఆయన పాల్గొని గిరిజనులను ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వం దళిత గిరిజనులకు మూడు ఎకరాల ప్రభుత్వ భూమి ఇస్తామని చెప్పిన హామీ మాటల వరకే పరిమితమైందని గుర్తు చేశారు, గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని హామీ ఇచ్చారు, అంతకుముందు తెల్లరాళ్లపల్లి తండా గిరిజనులను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి జబ్బర్ మాట్లాడారు, కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాల్య నాయక్, కాంగ్రెస్ నాయకులు రాజు నాయక్ మాజీ ఎంపీటీసీ బాలు పాల్గొన్నారు.

***వరిధాన్ని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి జూపల్లి..*** మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రం దగ్గర రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని నిర్వాహకులకు జూపల్లి సూచించారు. హమాలీలతో మాట్లాడుతూ సమస్యలను తెలుసుకున్నారు, రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యం తేమ శాతన్ని జూపల్లి పరిశీలించారు, ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఎన్నికల సందర్భంగా గ్రామానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే గువ్వలను అడ్డుకున్న గ్రామస్తులు





**అచ్చంపేట మేజర్‌న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం అచ్చంపేట మండలంలోని మన్నె వారి పల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకుడు గువ్వల బాలరాజును మన్నేవారి పల్లి గ్రామ ప్రజలు అడ్డుకున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల ముందు నాడు ఎమ్మెల్యేగా ఉన్న గువ్వల బాలరాజు మన్నె వారిపల్లి ప్రజల కు మెరుగైన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని అందజేస్తానని హామీ ఇచ్చాడని, హామీ ఏమాత్రం అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పుడు మరోసారి మన్నె వారి పల్లి ప్రజలను మోసం చేయడానికి వచ్చిన టిఆర్ఎస్ నాయకుడు గువ్వల బాలరాజును అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చినటువంటి ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ఒక తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేసినందుకు, ఎక్కడ పడితే ప్రజలు అడ్డుకుంటున్నారని అన్నారు.

## విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన షీటీం పోలీసులు




**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల ఆవరణలో ఓపెన్ ఇంటర్ పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులకు సోమవారం షీ టీం పోలీసులు విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు ఏఎస్ఐ శ్రీదేవీ మాట్లాడుతూ.. నారాయణపేట జిల్లా పరిధిలో మహిళలను, అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసిన, ప్రేమ పేరుతో వేధించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మహిళలు, చిన్నపిల్లల పై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలని ఉద్దేశంతో షి టీమ్ పోలీసులు పని చేస్తున్నారని తెలిపారు. మహిళల రక్షణ కొరకు షీ టీమ్స్ పోలీసులను సంప్రదించాలని ఎవరైనా వేధింపులకు గురైతే జిల్లా షీ టీం నెంబర్ 8712670398కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచి వేధింపులకు గురి చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు బాలరాజు సమీనా, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కదుకుంట్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోళ్ల వెంకటేష్, చెన్నా రాములు, నాగవరం వెంకటేశ్వర్లు, రవి ప్రసాద్ సోమవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ అందరూ సమన్వయంతో కలిసి పని చేస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరూ కలిసి పని చేస్తూ మన ప్రజా ప్రభుత్వా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐపీసీ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ ప్రసాద్ యాదవ్, మాజీ వనపర్తి పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్ మత్స్యకార కమిటీ జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, రాగి వేణు, గోపాల్ పేట మాజీ జడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి, రాములు, ధర్మారెడ్డి ,ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎం దేవన్న యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

### - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి ఏడు ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐ,ఎస్ఐలకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి. కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## గుడి నిర్మాణం కొరకు విరాళం ఇచ్చిన పోతురాజు శంకరమ్మ ట్రస్ట్



**ఎర్రవల్లి మేజర్న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామం శ్రీమతి పోతురాజ్ శంకరమ్మ సేవాదళం ట్రస్ట్ చైర్మన్.పోతురాజు సోమనాద్రి సోమవారం ఎర్రవల్లి మండలం యాక్తపురం గ్రామంలో సుంకులమ్మ గుడికి చందా రు 21000 చెక్ ను గ్రామస్తులకు అందజేశారు గుడి నిర్మాణంలో మేము పాత్రులు కావడం సంతోషంగానే తెలిపారు గ్రామస్తులు లోకా రెడ్డి, లింగరాజు జి వెంకటేష్ యాదవ్,జాకీర్,తిమ్మప్ప గౌడ్,సిరాజ్,బంకు బీసన్న,బాల రాముడు,ఖాజావలి పాల్గొన్నారు

# ఎన్నికల నిర్వహణలో ప్రైసైడింగ్ అధికారులదే కీలక పాత్ర

## - జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్న్యూస్:** ఎన్నికల నిర్వహణలో ప్రైసైడింగ్ అధికారులదే కీలక పాత్ర అని, పోలింగ్ నిర్వహణలో ఒక్క పొరపాటు కూడా జరగడానికి వీలు లేదని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన పీఓలు, సహాయ పీఓలకు ఎన్నికల నిర్వహణ, ఈ.వి.యంలపై సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమనికి 389 మంది పీఓ, సహాయ పీఓలు హాజరయ్యారు. ఈ శిక్షణ తరగతులను జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు కాపాడటానికి ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించడం చాలా ముఖ్యమని అన్నారు. పోలింగ్ స్టేషన్లో అడుగు పెట్టిన తర్వాత అక్కడి పరిస్థితులను అదుపులో ఉంచుకునే బాధ్యత పీవో, ఏపీవో లపై ఉంటుందన్నారు. ఈ.వి.యం ల నిర్వహణ లో కానీ, వివిధ రకాల ఫారాలు నింపడంలో కానీ మరేదైనా చిన్న అనుమానం వచ్చినా ఇక్కడే మాష్టర్ ట్రైనర్ ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు.పోలింగ్ రోజున మాత్రం ఒక్క తప్పు జరగడానికి వీలు లేదని తెలిపారు. పి.ఒ డైరీ నీ బాగా చదవాలని, పోలింగ్ రోజున ప్రిసైడింగ్ అధికారి అక్కడి పోలింగ్ స్టేషన్కు సుప్రీం బాస్గా ఉంటారని వారి అధికారాలను తెలియజేశారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు విధుల పట్ల కఠినంగా ఉండాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు వస్తె సెక్టోరియల్ అధికారులకు తెలియజేసి సహాయం పొందాలని సూచించారు. ఈ సారి 19 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున రెండు బ్యాలెట్ యూనిట్లు ఉంటాయని, ఈ.వి.యం ను ఎలా అనుసంధానం చేయాలో ఒకటికి రెండు సార్లు ఇక్కడే చూసుకోవాలని తెలిపారు. మాష్టర్ ట్రైనర్ లు, ఎన్నికల సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

# భారతీయ జనతా పార్టీని ఓడించాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్



**వనపర్తి టౌన్, మేజర్న్యూస్:** భారతీయ జనతా పార్టీని ఓడించి, కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలో మల్లు రవి హస్తం గుర్తుకు ఓట్లు వేసి వేయించి గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ పిలుపునిచ్చారు. సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు వనపర్తి జిల్లా కార్యాలయంలో సోమవారం బిజెపి బందిఖాన నుండి దేశాన్ని విముక్తి చేద్దాం, ఓటుతో బిజెపిని ఓడిద్దాం, మత రాజ్యం వద్దు, ప్రజాస్వామ్యమే హద్దు అనే సిపిఎం ముద్రించిన పుస్తకాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ మాట్లాడుతూ మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో బిజెపి బీఆర్ఎస్ ను ఓడించాలని ,కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. పదేళ్ల బిజెపి పాలనలో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని, ఎమర్జెన్సీని మించిన నియంతృత్వ పోకడలు పోతున్నదని, రాజ్యాంగం మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం, లౌకిక విలువల మీద దాడి చేస్తున్నదని, మతం పేరుతో, రాముడిపేరుతో ప్రజల దృష్టిని మరలిస్తుందన్నారు. మత ప్రాతిపదిక మీద ప్రజల మధ్య విభజన సృష్టిస్తున్నదని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నదని , ఈసారి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేసి మతరాజ్యం స్థాపించాలని బిజెపి ప్రయత్నిస్తున్నదని అన్నారు. కుల వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా కుల వివక్షను కొనసాగించేందుకు పూనుకుంటున్నదని, ఈ చర్యలు ప్రజల శాంతియుత సహజీవనానికి దేశ సమైక్యతకు శ్రామికుల ఐక్యతకు ప్రమాదం అని ఆయన పేర్కొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ పదేండ్ల మోడీ పాలనలో ధరలు తారాస్థాయికి చేరుకున్నాయని, ధరలు తగ్గిస్తానన్న మోడీ ధరలు విపరీతంగా పెంచారని, 63 రూపాయలు ఉన్న పెట్రోల్ లీటరు 111 రూపాయలు చేశారని, 45 రూపాయలు ఉన్న డీజిల్ 100 రూపాయలు చేశారని, 410 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ 1200 చేసి 200 తగ్గించి 1000 రూపాయలు గ్యాస్ సిలిండర్ చేశారని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చారని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తారన్న హామీ హుష్ కాకి అయిందని ,కనీసం 30 లక్షల ఖాళీలు ఉన్న భర్తీ చేయలేదని విమర్శించారు. మోడీ మాటలకు చేతలకు సంబంధం లేదని మాటలు మతం పిచ్చి రెచ్చగొట్టే పద్ధతుల్లో మాట్లాడుతున్నారని ఇటువంటి మతోన్మాద బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ఎంపీగా గతంలో అనేక సార్లు గెలిచిన రాములు కుమారుడు బిజెపి నుంచి పోటీ చేస్తున్నారని తండ్రి ఏమి చేశారని కుమారుడు బిజెపి సెంటిమెంటుతో ఓట్లు తీసుకోవాలని చూస్తున్నారని,బిజెపిని ఓడించాలని హస్తం గుర్తుకు ఓట్లు వేసి వేయించి, గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వనపర్తి పట్టణ నాయకులు పట్టణ కమిటీ సభ్యులు గంధం మదన్, పరమేశ్వర ఆచారి, నాయకులు జి.బాలస్వామి బిసన్న, గంధం గట్టయ్య, జీ. మన్యం, గోర్ల భాస్కరు, జి.రత్నయ్య, ఎం.మన్యం, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్తగా తూడి శ్రీనివాస్ రెడ్డి నియామకం



**పెద్దమందడి, మేజర్న్యూస్:** పెద్దమందడి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతాన్ని తంను దృష్టిలో ఉంచుకొని తూడి శ్రీనివాస్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ పెద్దమందడి మండల సమన్వయకర్తగా నియమించాలని వారు కోరారు. ఇందుకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ మండల నాయకుల ఆకాంక్షను, సమిష్టి నిర్ణయాన్ని పరిగణలోకి తీసుకుని తూడి శ్రీనివాస్ రెడ్డి ని మండల సమన్వయకర్తగా ఉండేందుకు ఆయన అంగీకరించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడంతో మండల నాయకులు ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని నంది హిల్స్లో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తో సమావేశమై వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘుప్రసాద్, గట్ల ఖానాపురం ఎంపీటీసీ దామోదర్ ,పెద్దమందడి ఎంపీటీసీ చెన్నమ్మ పుల్లన్న యాదవ్, మద్దిగట్ల ఎంపీటీసీ సభ్యులు చాపల సత్య రెడ్డి, మణిగిల్ల మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, మాజీ జడ్పిటిసి వెంకటస్వామి, మాజీ జడ్పిటిసి జంగమయ్యపల్లి రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య గౌడ్, పెద్దమందడి మాజీ ఎంపీటీసీ సభ్యులు బుచ్చన్న, పెద్దమందడి ప్రస్తుత మాజీ సర్పంచ్ వెంకటస్వామి, చీకరుచెట్టుతండా ప్రస్తుత మాజీ సర్పంచ్ రాధాకృష్ణ, పామిరెడ్డిపల్లి గ్రామ ప్రస్తుత మాజీ సర్పంచ్ సిద్దయ్య, అమ్మపల్లి గ్రామ ప్రస్తుత మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, గట్ల కానాపురం మాజీ సర్పంచ్ వెంకటేష్, చిన్న మందడి గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, పుట్టమొని నారాయణ నాయకులు అమ్మపల్లి వెంకటేశ్వర రెడ్డి, రామకృష్ణారెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, టైలర్ రవి, రామాంజనేయులు, బాలు, దొడగుంటపల్లి వెంకటేశ్వర రెడ్డి, జగత్పల్లి గట్టు యాదవ్, అల్వాల శేఖర్ రెడ్డి, వీరాయపల్లి గ్రామ వెంకటయ్య, మహేందర్తో పాటు పెద్దమందడి మండల పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన నాయకులు




**జడ్చర్ల మేజర్‌న్యూస్:** జడ్చర్ల మున్సిపల్ 6వార్డు కౌన్సిలర్ సుంకసారి రమేష్, ఆలూరు మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరిశెట్టి పవన్ కుమార్ తో పాటు జడ్చర్ల మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండమీది మహిపాల్ రెడ్డి, గొల్లపల్లికి చెందిన కొమ్మూరి తిరుపతి రెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెద్ది బాలకృష్ణ, కాకునూరి మధుసూదన్ రెడ్డి, నెక్కొండ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా జడ్చర్ల కేంద్రంలోని నిమ్మబావిగడ్డ 18,19 వార్డు చెందిన బిఆర్ఎస్ నాయకులు ఎం.డీ. సిరాజ్, ఎం.డీ జహంగీర్, వెంకటేష్ గౌడ్, కోడుగల్ హుమాయున్ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ అభ్యర్థి వంశీచంధ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో టౌన్ ప్రెసిడెంట్ సయ్యద్ మినాజ్ ఉద్దీన్, ఖయ్యూం, ఖాజా అలీమ్ ఉద్దీన్ పాల్గొన్నారు

## పోలీస్ శాఖ చిత్తశుద్ధితో ప్రజల సమస్యలు పరిష్కారం : జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శాంతిభద్రతల పరిరక్షణ లో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి రక్షిత కె మూర్తి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్.పి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా నలుమూలల నుండి మొత్తం 05 ఫిర్యాదుదారులు వచ్చి ఫిర్యాదులు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 5 ఫిర్యాదులు భూ ఫిర్యాదులు 03, పరస్పర గొడవలు 01, భార్య భర్తల ఫిర్యాదులు 01 అందాయని ఆమె తెలిపారు.

## బిఆర్ఎస్ నూతన మండల అధ్యక్షుడికి సన్మానం



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** దామరగిద్ద మండల బిఆర్ఎస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడుగా ఎన్నికైన మాజీ సర్పంచ్ సుభాష్ ని సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బపన్ పల్లి మాజీ సర్పంచ్ గావినోళ్ళ శ్రీనివాస్, అన్నసాగర్ మోహన్ రాజ్, వత్తుగుండ్ల తిరుపతి, శ్రీకాంత్ , భూపతి రాజ్ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం జింకల బిడ్ తండా కు చెందిన ఆంబోతు శీను నాయక్ (38) సంవత్సరాలు హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో ఐదు రోజులుగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి తండాకు చెందిన శ్రీను నాయక్ హైదరాబాదులో మేస్త్రి పని చేస్తూ జీవితం కొనసాగిస్తూ ఉండేవాడు అవుతే ఏప్రిల్ నెలలో చెల్లెలి పెళ్లి ఉన్నందున తండాకు వచ్చాడు మే ఒకటో తేదీ రోజు రాత్రి మోటార్ సైకిల్ పై తండా నుంచి గోపాల్పేటకు వస్తుండగా పోలికపాడు అడ్డరోడ్డు సమీపంలో అదుపుతప్పి కింద పడడంతో బలమైన గాయాలు కావడంతో అతనిని హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడని తమ్ముడు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు నూతనకి ఇద్దరు కొడుకులు భార్య ఉన్నట్లు తెలిపారు

# చురుకుగా సాగుతున్న వరి కొనుగోలు

### - ఐ కేపీ ద్వారా384 క్వింటాళ్లు కొనుగోలు - ఏపిఎం నిరంజన్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పండించిన వరి ధాన్యాన్ని చురుకుగా విక్రయిస్తున్నారని ఏపీఎం నిరంజన్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తెలకపల్లి, పెద్దూరు, గట్టునెల్లికుదురు గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు జరుగుతున్నాయని ఇప్పటివరకు 384 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు వారు తెలిపారు వడ్లు మొదటి ఏ గ్రేడు క్వింటాల్కు 2203 రూపాయలు, సాధారణ గ్రేడు 2183 రూపాయలు ఒక క్వింటాలుకు ధర ఉంటుందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వచ్చేటప్పుడు భూమి పట్టా పాస్ పుస్తకం,ఆధార్ కార్డు మరియు బ్యాంకు అకౌంట్ పాస్ పుస్తకం మరియు ఏఈఓ ధ్రువీకరణ పత్రం వంటివి తీసుకొని రావాలని సూచించారు. వీటి ద్వారా ట్యాబ్ యందు నమోదు చేయబడుతుంది కాబట్టి నేరుగా రైతు యొక్క బ్యాంకు ఖాతాకు జమ చేయబడుతుంది కావున అందరూ రైతులు సకాలంలో అమ్మటానికి ఐకెపి కేంద్రాలు 1)పెద్దూరు 2) గట్టునెల్లికుదురు.3) గట్టు రాయిపాగుల. 4)గౌతంపెల్లి. 5)తెలకపల్లి 6)కారువంగా 7)నడిగడ్డ ఏడు సెంటర్లు ఐకెపి ద్వారా నిర్వహిస్తున్నారని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం నిరంజన్, సీసీలు నరసింహ, నిరంజన్, వివో ఏలు అర్హత బేగం, భార్గవి, శ్రీనిధి, హమాలీ లీడర్లు కృష్ణయ్య, చిన్నయ్య, అబ్బాస్ రైతులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సిపిఐ నాయకులు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం ఏదుట్ల గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం నాడు సిపిఐ నాయకులు సందర్శించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జే చంద్రయ్య సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపాలకృష్ణ రమేష్, కే కురుమయ్యలు రైతులతో మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంటకు గిట్టుబాటు ధర 2500 రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు కొనుగోలు కేంద్రంలో కనీస మౌలిక వసతులు కల్పించాలని తాగునీరు లేక రైతాంగము హమాలీలు ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే తాగునీరు అందించాలని టెంట్లు వేసి వడ దెబ్బ గురి కాకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు ధాన్యం తేమశాతం 18 శాతం ఉన్న కొనుగోలు చేయాలని ప్రస్తుతం 15% ఉంటేనే కొనుగోలు చేస్తున్నారని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం 500 బోనస్ గా ఇస్తామని ప్రకటన చేసిందని వెంటనే ఈ రబీ సీజన్లోనే 500 బోనస్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు లింగారెడ్డి మల్లయ్య చిన్న నరసింహ హమాలీలు ఉన్నారు

## కామ్రేడ్. రాందాస్,చిన్నయ్యల స్ఫూర్తితో నేటి యువతరం ఉద్యమించాలి

### - సిపిఐ. యం.యల్. జిల్లా నాయకులు జె. ఎన్. దేవదానం



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** 1991 మే 06న కామాందుదైనా ఎస్. ఐ కాల్పులో అమరులైన కామ్రేడ్. రాందాస్, చిన్నయ్యల 34వ వర్ధంతి సందర్భంగా సోమవారం చిన్నచింత కుంట మండల కేంద్రంలో వారి స్థూపం దగ్గర నివాళు అర్పించి సుత్తి కొడవలి జెండాను ఆవిష్కరిచడం జరిగింది. అనంతరము ఆయనమాట్లాడు తూ: భారతదేశంలో స్త్రీలకు మైనారిటీలకు క్రైస్తవులకు పెద్ద ప్రజలకు దళితులకు రక్షణ లేకుండా పోయినది. దేశంలో అసమానతలు పోయి సమంత్వం రావాలని అలాంటి ప్రభుత్వం రావాలని పార్లమెంట్ ఎన్నికలో ప్రజలు ఓటు హక్కును ఉపయోగించుకోవాలని కోరుతూ కామ్రేడ్. రాందాస్, చిన్నయ్యల స్ఫూర్తితో నేటి యువతరం ఉద్యమిచ్చాలని సిపిఐ (యం యల్)మాస్ లైన్ జిల్లా నాయకులు జె యన్.దేవధానం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (యం యల్) మాస్ లైన్ జిల్లా నాయకులు పి. అరుణ్ కుమార్, సాంబశివుడు, మండల నాయకులు కోళ్ల. వెంకటన్న, వెంకటేష్ గౌడ్, యం. నర్సింహా, అడివన్న, యం. ప్రవీణ్, శారద, కే. చంద్రన్న, తోపాటు పాల్గొన్నారు

# ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలి

### - 500 బోనస్ వెంటనే ఇవ్వాలి - అకాల వర్షానికి తడిసిన ధాన్యానికి మద్దతు ధర చెల్లించాలి

### - మిడ్జిల్ ఇంచార్జ్ ముచ్చర్లపల్లి జనార్దన్ రెడ్డి



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధర చెల్లించాలని అదేవిధంగా పంట బోనస్ 500 రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని బిజెపి మండల ఇన్చార్జి జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని మున్నానూర్ టోల్గేట్ దగ్గర స్థానిక నాయకులతో కలిసి ధాన్యాన్ని పరిశీలించారు అక్కడే ఉన్న రైతులతో మాట్లాడారు రైతులు గత వారం రోజుల నుండి ధాన్యాన్ని ఆరబెడుతున్నామని ధాన్యం కొనుగోలు ప్రభుత్వం నిర్వహించకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని సూచించారు. ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసిపోయిందని రైతులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలు ఇచ్చి రైతులను నట్టేట ముంచిందన్నారు వెంటనే ధాన్యం కొనుగోలు చేపట్టి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ పూల శ్రీధర్ నాయకులు జనార్దన్ రెడ్డి మామిడి మన భాస్కర్ ప్రభాకర్ గౌడ్. శేఖర్ రెడ్డి కృష్ణయ్య రైతులు మధు చంద్రయ్య జంగయ్య రవి తదితరులున్నారు.

## అయిజలో పోలీసు. ఫ్లాగ్ మార్చ్



**ఐజ మేజర్‌న్యూస్:** రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా జోగులాంబ గద్వాల జిల్లా.. అయిజ పట్టణ కేంద్రంలో ఎస్సై ఆధ్వర్యంలో ఐటిబిపి కేంద్ర బలగాలు రూట్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కు ను వినియోగించుకునే పరిస్థితిని కల్పించడంలో భాగంగా ఈ కవాతు నిర్వహించడమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో అయిజ ఎస్సై విజయ్ భాస్కర్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### - బిడిసిసి జిల్లా ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్



**చారకొండ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు జూపల్లి వెంకట యాదవ్, జిల్లా నాయకులు ముస్తఫా ముజ్జుబాయ్ అన్నారు. సోమవారం జూపల్లి గ్రామంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య యాదవ్, జిల్లా నాయకులు ముస్తఫా ముజ్జుబాయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనలో దేశంలో పేద మధ్యతరగతి వర్గాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు.నాగర్ కర్నూల్ ఎంపీగా పని చేసిన అనుభవం ఉన్న మల్లు రవికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గెలిపిస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలను ఓటు అడిగే హక్కు లేదన్నారు. కార్యక్రమంలో ఎండి.సిరాజ్ , రామచంద్రి , వెంకటయ్య, మల్లయ్య, లింగయ్య ,రామస్వామి, సైదులు, మల్లయ్యతదితరులు నాయకులు పాల్గొన్నారు.

## బండారు ఉత్సవాల్లో బిఆర్ఎస్ నాయకులు



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండలంలోని హిందూపూర్ గ్రామంలో సోమవారం కురువల ఆరాధ్య దైవం బీరప్పబండారు మహొత్సవంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్ని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం కురువలపై పసుపు చల్లి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజుల ఆశిరెడ్డి, శివరాజ్ పాటిల్, మోనేష్, మాజీ సర్పంచ్ రామకృష్ణ ధని,శంకర్ నాయక్, బసవరాజ్, రాజప్పగౌడ, తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులకు వ్యాధి నిరోధక టీకాలు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్థానిక పారడైజ్ ఫంక్షన్ హాల్ గద్వాల లో హజ్ కు వెళ్లే హజ్ యాత్రికులకు ఉప. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్కే .సిద్ధప్ప, డాక్టర్ నర్సింలు, డాక్టర్. సయ్యద్ ఇర్షాద్, డాక్టర్. రిజ్వాన,మరియు వైద్య సిబ్బంది, హజ్ యాత్రకు వెళ్లే వారికి పోలియో, మెనింజైటిస్ వ్యాధి రాకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలో భాగంగా వ్యాధి నిరోధక టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది నరేంద్రబాబు, రామాంజనేయులు, మక్సుద్, మణికంఠ, అబ్రహం సూపర్వైజర్లు లక్ష్మి, పార్వతమ్మ , ఆరోగ్య కార్యకర్తలు రంగమ్మ, సువర్ణ పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులకు చేయూత అందిస్తా



**వెల్దండ :** గ్రామీణ క్రీడాకారులకు చేయూత అందిస్తానని ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు సోమవారం మండల పరిధిలో ని రాచూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఆర్ పి ఎల్ 4 క్రికెట్ టోర్న మెంట్ ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లడుతూ.. యువత చదువు తో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకుం టానని అన్నారు. పేద క్రీడాకారులకు అండగా ఉంటానని పేర్కొన్నారు. నిర్వాహకులు, క్రీడాకారులు శాలువాతో గోలి శ్రీనివాస్ రెడ్డి నీ సన్మానించారు.ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిపి పుట్ట రామ్ రెడ్డి , మాజీ వైస్ ఎంపిపి అనిల్ కుమార్, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, నాయకులు ఈశ్వరయ్య, శేఖర్, రాఘవేందర్ రెడ్డి ,రాధా కిషన్, తాజుద్దిన్, గుత్తి జంగయ్య, రమేష్ ,సుధీర్, బాలకృష్ణ ,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ పరిశీలించిన రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ జి. రవి నాయక్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధి లోని షాద్ నగర్ అసెంబ్లీ నియోజక వర్గం కు సంబంధించి షాద్ నగర్ పట్టణం లోని ఇండోర్ స్టేడియంలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ ను రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ జి.రవి నాయక్ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో పోలింగ్ మెటీరియల్ పంపిణీ కు చేస్తున్న ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ.వి.యం .లు భద్ర పరచిన స్ట్రాంగ్ రూం వద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు.రిటర్నింగ్ అధికారి జి. రవి నాయక్ తో పాటు.అర్.డి. ఓ వెంకట మాధవ రావు,తహశీల్దార్ పార్థ సారథి పాల్గొన్నారు.

## రిజర్వేషన్లపై కాంగ్రెస్ దుష్ప్రచారం

### - ప్రధాని మోడీకి అండగా నిలబడదాం - జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి జంగిటి రామాంజనేయులు



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతో రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ దుష్ప్ర చారం చేస్తున్నారని జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి జంగిట్టి రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాల పాలనలో ప్రజల సంక్షేమాన్ని విస్మరించి మతపరమైన ముస్లిం రిజర్వేషన్లు తెస్తూ బడుగు బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం చేశారని ఆయన పేర్కొన్నారు .బిజెపి అట్టడుగు వర్గాల సంక్షేమానికై ఎల్లప్పుడు అండగా ఉంటూ పనిచేస్తుందని ఆయన తెలిపారు.రిజర్వేషన్ లలో ఎలాంటి మార్పు ఉండదని స్వయానా ప్రధాని నరేంద్ర మోడీ పలు ఎన్నికల సభల్లో దళిత ,బహుజన ప్రజలు హామీ ఇస్తున్నారన్నారు.ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లపై చేస్తున్న తప్పుడు మాటలను నమ్మవద్దని ఆయన కోరారు.దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న ప్రధాని మోదీకి అండగా నిలుస్తూ మూడోసారి ప్రధానిగా మోడీని గెలిపించాలన్నారు.పాలమూరు పార్లమెంట్ అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని ప్రజలందరూ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణమ్మ ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

## ప్రమాద బాధితుల ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**వెల్దండ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల సమీపంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కారు ఢీకొని తీవ్రంగా గాయపడిన వెంకటాపూర్ గ్రామానికి చెందిన పరుశు రాములును కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పరామర్శించారు. వెల్దండ మండల కేంద్రంలోని యెన్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పరశురాములను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. భార్య మంజులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. అలాగే మృతి చెందిన నరేష్ కుటుంబానికి ప్రభుత్వ పరంగా నష్ట పరిహారం చెల్లించాలని ఆయన కోరారు . క్షతగాత్రుని మెరుగైన వైద్యం కోసం నిమ్స్ తరలించాలని అక్కడ వైద్యులు సూచించడంతో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నిమ్స్ ఆర్ ఎం ఓ తో మాట్లాడి పరశు రాములకు వైద్యం అందించాలని సూచించారు. ఆయన వెంట జడ్పిటిసిలు ఉప్పల వెంకటేష్, విజీతా రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య నాయకులు నిరంజన్ తదితరులు ఉన్నారు.

## ఎస్.ఎస్.టి.చెక్ పోస్ట్ తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఎస్.ఎస్.టి.చెక్ పోస్ట్ వద్ద అన్ని వాహనాలు ఎస్.ఎస్.టి.టీమ్ తనిఖీ లు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ జి.రవి నాయక్ ఆదేశించారు. సోమవారం బెంగుళూరు నేషనల్ హైవే పై జడ్చర్ల అసెంబ్లీ నియోజక వర్గం కు సంబంధించి బాలానగర్ స్టేజి వద్ద ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ టి, చెక్ పోస్ట్ ను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ తనిఖీ చేసి రిజిష్టర్ లు పరిశీలించారు.

## బీఆరెస్ పార్టీ కీలక నాయకులు శంకర్ నాయక్ రాజీనామా

**నవాబ్ పేట మేజర్ న్యూస్..** నవాబ్ పేట మండల పరిధిలోని రేకులచౌడాపూర్ తాండా మదిర ఊరంచు తాండాకు చెందిన బీఆరెస్ కీలక నాయకులు ఊరంచు తాండా మాజీ సర్పంచ్ సోనిభాయి కొడుకు శంకర్ నాయక్ తన ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి వాట్సాప్ ద్వారా మండల అధ్యక్షుడు మాడెమోని నర్సిములు కు పంపారు.తన భవిష్యత్తు కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

## ఫిర్యాదుల పై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది : జిల్లా ఎస్పీ

**గద్వాల మేజర్ న్యూస్ :** ఫిర్యాదు దారులు నిర్భయంగా తమ సమస్యలను పోలీస్ స్టేషన్ లలో తెలియజేస్తే వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పరిశీలించి పోలీస్ అధికారులు చట్ట ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రితిరాజ్, తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రివేన్స్ డే కార్యక్రమం సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 05 మంది బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ జిల్లా ఎస్పీ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులలో భూమి తాకట్టు పెట్టి డబ్బులు అప్పుగా తీసుకొనగా ఇప్పుడు డబ్బులు తీసుకొని తమ భూమిని తమకు ఇవ్వమంటే ఇవ్వడం లేదని -01 ఫిర్యాదు. గురుకులం లో సీటు ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని సీటు ఇప్పించకపోగా డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని -01 ఫిర్యాదు. భూమిని సర్వే చేసేందుకు ప్రభుత్వ సర్వేయర్ ను తీసుకెళ్తే ప్రక్క భూమి వారు సర్వే ను అడ్డుకుంటున్నారు అని -01 ఫిర్యాదు. ఇతర అంశాలకు సంబంధించి -02 వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పిర్యాదు దారులు తమ సమస్యలను స్వేచ్ఛగా, నిర్భయంగా పోలీస్‌లస్టేషన్‌లలో తెలియజేయాలని వచ్చిన ఫిర్యాదుల పై అధికారులు వాస్తవాలను తెలుసుకొని చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

# హత్య కేసును ఛేదించిన కడ్తాల్ పోలీసులు

**★మృతుడు బాలాపూర్ మండలం నాగర్‌గుల్ బాలాజీనగర్‌కు చెందిన రవీందర్‌గా గుర్తింపు ★ప్రియుడితో కలిసి కట్టుకున్న భర్తనే హత్యచేయించిన భార్య ★నిందితులను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 06): కడ్తాల్ మండలం మక్త మాధారం గేట్ సమీపంలో బటర్ ఫ్లై సిటీ వెంచర్‌లో గత నెల 30న లభ్యమైన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కేసును కడ్తాల్ పోలీసులు చేధించారు. మృతుడు రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం నాదర్‌గుల్ గ్రామం బాలాజీనగర్‌కు చెందిన తాండ్ర రవీందర్(45)గా గుర్తించినట్లు శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం రవీందర్ మృతికి గల కారణాలను శంషాబాద్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించడం జరిగిందని కడ్తాల్ సి.ఐ శివప్రసాద్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం నాదర్‌గుల్‌కు చెందిన రవీందర్, గీత భార్యభర్తలు. రవీందర్ సెంట్రింగ్ పనులు చేస్తుండగా, గీత చింతల్ కుంట వద్ద విశాల్ మార్ట్‌లో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేసేది. రవీందర్ తన సెంట్రింగ్ మెటీరియల్‌ను తరలించడానికి బాలాపూర్‌కు చెందిన కడారి యాదగిరి డిసిఎం వాహనాన్ని కిరాయికి తీసుకెళ్లేవాడని, ఈ క్రమంలో ఇద్దరి మధ్య స్నేహం కుదురింది. రవీందర్ భార్య గీత సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగంతో పాటు వెస్టేజ్ అనే కంపెనీకి చెందిన ప్రొడక్ట్ ను సేల్స్ చేసేది. తన భార్య గీత చేస్తున్న సేల్స్ లో చేరితే మంచి లాభాలు వస్తాయని చెప్పి యాదగిరిని అందులో చేర్పించాడు. యాదగిరికి మృతుడు రవీందర్ భార్య గీతతో పరిచయమై, ఆ పరిచయం కాస్త అక్రమ సంబంధానికి దారితీసిందని పోలీసుల విచారణలో వెల్లడైనట్లు సి.ఐ వివరించారు. తన భార్య, యాదగిరి మధ్య అక్రమ సంబంధం తెలిసి రవీందర్ భార్యను తరుచు శారీరకంగా, మానసికంగా వేధించడం మొదలుపెట్టడంతో భర్త బాధలు భరించలేక ప్రియుడు యాదగిరితో కలిసి రవీందర్‌ను అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్నట్లు ఈ క్రమంలో గత నెల 29న రవీందర్ తన భార్య సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న విశాల్ మార్ట్ వద్దకు రాగా సమాచారాన్ని ప్రియుడు యాదగిరికి చేరవేసింది. ఇదే అదునుగా భావించిన యాదగిరి తన స్నేహితుడు బాలాపూర్ కు చెందిన మరో డిసిఎం వాహనం డ్రైవర్ చిత్రం అనిల్ కుమార్‌తో కలిసి విశాల్ మార్ట్ వద్దకు కారులో వచ్చారు. అక్కడున్న రవీందర్‌ను బలవంతంగా కారులోకి ఎక్కించుకుని బొంగులుర్ గేట్ వద్దకు తీసుకెళ్లారు. గీతకు అనిల్ కుమార్ ఫోన్ చేసి లైన్లోనె ఉంచి రవీందర్‌ను చిత్రహింసలకు గురిచేసి వీల్ రాడ్‌తో తలపై కొట్టగా అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. మార్గం మధ్యలో బాలాపూర్ హెచ్ పి పెట్రోల్ పంపులో ప్లాస్టిక్ బాటిల్ లో లీటర్ పెట్రోల్ నింపుకుని కడ్తాల్ మండలంలోని మక్తమాదారం గేట్ బటర్ ఫ్లై సిటీ వెంచర్ వద్దకు చేరుకున్నారు. అక్కడ చెట్ల పొదలలో అతడిని పడవేసి వెంట తెచ్చిన పెట్రోల్ ను అతడి పై చల్లి నిప్పంటించినట్లు విచారణలో వెల్లడైనట్లు సి.ఐ తెలిపారు. మంటలతో స్పృహలోకి వచ్చిన రవీందర్ లేచి కొద్ది దూరం వెల్లి కుప్పకూలి పడి చనిపోయాడని వివరించారు. గత నెల 30న బటర్ ఫ్లై సిటీ వెంచర్ లో మృతదేహం పడివున్నట్లు మక్తమాధారం పంచాయతీ కార్యదర్శి నేనావత్ రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా మూడు బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దర్యాప్తులో భర్త రవీందర్ కనిపించడం లేదని రవీందర్ బావ రఘునందన్‌కు గీత ఫోన్‌లో సమాచారం ఇవ్వగా వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించినప్పటికి గీత ఫిర్యాదు చేయలేదని, అనుమానం కలిగిన రఘునందన్ గీత వద్దకు వచ్చి నిలదీయడంతో తన భర్త రవీందర్ కనిపించకుండా పోవడానికి యాదగిరిపై అనుమానం వ్యక్తం చేస్తూ గీత పోలీసులకు ఫిర్యాదు చేసిందని పేర్కొన్నారు. ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తులో భాగంగా సిసి టీవి వీడియో ఫుటేజ్, టెక్నికల్ డేటా ఆధారంగా నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా హత్య విషయం వెలుగులోకి వచ్చిందని సి.ఐ వివరించారు. డిసిపి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిందితులైన యాదగిరి,అనిల్ కుమార్,గీత లను అరెస్ట్ చేసి హత్యకు ఉపయెగించిన కారు, వీల్ రాడ్డు, 3సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుని సోమవారం కోర్టులో హాజరుపర్చినట్లు సి.ఐ శివప్రసాద్ వివరించారు.

## ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన కేడి మహిళ





శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 06) : ప్రియుడు అతని మిత్రునితో కలిసి ఒక కేడీ మహిళ తన భర్తను దారుణంగా హత్య చేసిన మిస్టరీని చాకచక్యంగా పోలీసులు చేదించారు. శంషాబాద్ డీసీపీ పరిధిలోని కర్తాల్ మండలం మక్తమాదారం బటర్ఫ్లేయ్ వెంచర్‌లో కాలిన శవాన్ని గుర్తించి గ్రామ సెకరెటరీ పోలీసులకు సమాచాం ఇవ్వగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిరవహించారు. తాండ్ర రవీంద్ర తండ్రి చంద్రయ్య వయస్సు 45 సంవత్సరాల బాలాజినగర్ నాదర్‌గుల్ గ్రామం బాలాపూర్ మండల నివాసియైన వ్యక్తి వృత్తి సెంట్రింగ్ పని చేస్తుంటాడు. ఇతని భార్య తాండ్ర గీత 31సంవత్సరాలు ఈమె అక్రమ సంబందం పెట్టుకుని అడ్డుగావున్న తన భర్తను తొలగించుకోవాలని నెపంతో తన ప్రియుడైన కడారి యాదగిరి తండ్రి రాంచందర్ వయస్సు 38 వృత్తి డీసీఎం డ్రైవరుతో కలిసి పన్నాగం పన్ని ఈమె సెక్యూరిటీ గార్డుగా పనిచేసే విశాల్ మార్ట్ వద్దకు వచ్చి వేచి వుండగా సమాచారం తెలుసుకున్న కడారి యాదగిరి 29-04-24 రాత్రి 8 గంటలకు తన స్నేహితుడైన చిరతం అనిల్ కుమార్ వయస్సు 31బాలాపూర్ నివాసితో కలిసి మ్రుతుడు రవీంద్రను బలవంతంగా బెలెనో కారులో కిడ్నాప్ చేసీ అతి దారుణంగా కొట్టి హింసించి చింపి ఆనవాలు లేకుండా పెట్రోలు పోసి కిల్చి కర్తాల్ పోలీస్టేషన్ పరిధిలోని మక్తమాదారం గ్రామ శివారులోని బటర్‌ఫ్లైయ్ వెంచర్లో పడవేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రత్యేక బృందంతో దర్యాప్తుచేసి చేదించారు. నిందితులు కడారి యాదగిరి, అతని మిత్రుడు అనిల్, రవీంద్ర భార్య తాండ్ర గీతను అరస్టుచేసి కోర్టుకు తరళించారు. ఈ మిష్టరీని సైబరాబాద్ కమీష్నర్ అవినాష్ మహంతి పర్యవేక్షణలో శంషాబాద్ డీసీపీ నారాయణ రెడ్డి, ఎడీసీపీ రాంకుమార్‌ల ఆద్వర్యంలో ఏసీపీ రంగస్వామి షాద్‌నగర్ ఏసీపి ప్రత్యేక బృందంతో కేసును చేదించారు.

## యువత క్రీడల్లో ప్రతిభ కనభర్చి గుర్తింపు తీసుకరావాలి

**★బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి**

**★రూ.30 వేల ప్రైజ్ మనీ అందజేసిన రేవంత్‌రెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 06): యువత క్రీడల్లో ప్రతిభ కనభర్చి గుర్తింపు తీసుకరావాలని మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి అన్నారు. కందుకూరు మండలం అగర్‌మియాగూడ గ్రామంలోగత నెలనుండి జరుగుతున్న క్రికెట్ ప్రీమియర్‌లీగ్ సీజన్-07 ముగింపులో భాగంగా రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని విజయం సాధించిన జట్లకు బహుమతులను నాయకులతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు, మానసిక దృఢత్వం కలుగుతాయని అన్నారు. గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. సోదరబావంతో కలిసిమెలసి ఆటలు ఆడాలని పేర్కొన్నారు. క్రీడలలో గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. విజేతగా నిలిచిన ఆర్‌సీబీ జట్టుకు రేవంత్‌రెడ్డి 30 వేల రూపాయల నగదు బహుమతి అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు సీఎస్‌కేకు ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి రూ.5 వేల రూపాయల నగదు బహుమతి అందజేశారు. టోర్నమెంట్ వెన్నంటి ప్రోత్సహించిన పెద్దలు లిక్కి జంగారెడ్డి, సీహెచ్ రవీందర్, నీరటి గణేష్, నీరటి పాండు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## గిరికొత్తపల్లిలో వైభవంగా వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం

**★ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎంపిటిసి, మాజీ సర్పంచ్‌లు**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 06): మాడ్గుల మండలం గిరికొత్తపల్లి గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయనిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ ముఖ్య అతిధిగా హాజరై గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఆదిమల్ల పద్మశ్రీనివాస్, ఎంపిటిసి సభ్యురాలు బండారు సరితాబ్రహ్మంగౌడ్, ఆలయ చైర్మన్ , నిర్వాహకులు చిన్నమ్మ, వకులమ్మ, నిరంజన్, రాంరెడ్డి తదితరులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు స్వామివారి కళ్యాణోత్సవ అనంతరం మాజీ ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముద్దగౌని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన యువత

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బీఆర్ఎస్ పార్టీ విద్యార్ధి విభాగం ఎల్బీనగర్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు ఉద్యమకారుడు, లింగోజిగూడ వార్డ్‌కమిటి సభ్యుడు పోలగోని సాయి యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మదు యాష్కి గౌడ్, ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ సమక్షంలో పార్టీలో చేరిన యువతకు వారు కండువాలు కప్పి ఆహ్వానించారు.

## లోక్‌సభ ఎన్నికల తర్వాత కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం

**- యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పుల శేఖర్‌గౌడ్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 06): బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రజల్లో విశ్వాసం కోల్పోయాయని, ఈనెల 13న జరిగే నాలుగోవిడత పార్లమెంట్ ఎన్నికల తీర్పుతో కేంద్రంలో రాహుల్‌గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పుల శేఖర్‌గౌడ్ అన్నారు. గడిచిన పదేండ్ల కాలంగా తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వాలు పేద, మధ్యతరగతివర్గాలను పట్టించుకోకుండ కార్పొరేట్ సంస్థలు, బడా వ్యాపారులు, పెట్టుబడిదారుల ప్రయోజనాలకు పెద్దపీట వేశాయని విమర్శించారు.ఈ మేరకు మాడ్గుల మండలం అందుగుల గ్రామంలో కొప్పుల శేఖర్‌గౌడ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తున్నట్లు, ఈ పాలనకు అన్నివర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అన్నివర్గాల ప్రజల ఆధరాభిమానాలతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులైన డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి, డాక్టర్‌మల్లు రవిలు భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించడం ఖాయమని శేఖర్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న అదనపు కలెక్టర్ కె సీతారామారావు



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ కే. సీతారామారావు సోమవారం ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా నాగర్ కర్నూల్ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. వేలుకు సిరా చుక్క చూపిస్తూ ప్రజలంతా తమ అమూల్యమైన ఓటును వినియోగించు కోవాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ జిల్లాలో 100 శాతం ఓటింగ్ లక్ష్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు చాలా ప్రాధాన్యం ఉన్నదని ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్న ఎన్నికల్లో పౌరులు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

## మానవత దృక్పథంతో వైద్య సేవలను అందించాలి

### - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్



**వంగూరు మేజర్‌న్యూస్:** మానవతా దృక్పథంతో పేదలకు వైద్య సేవలను అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుధాకర్ లాల్ అన్నారు. ఆదివారం సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందికి పర్మినెంట్ అయిన సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సుధాకర్ దాల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వైద్య సిబ్బంది పేదలకు అమూల్యమైన సేవలను అందించాలన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో వివిధ హెూదాల్లో పనిచేస్తున్న సిబ్బందికి పర్మనెంట్ అయినందున వారిని ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. వైద్యరంగంలో పనిచేస్తున్న సిబ్బంది ప్రభుత్వానికి గుర్తింపు తెచ్చాలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకట దాసు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ. భీమ్ నాయక్ సిహెచ్ఓ సుధాకర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శృతి నటరాజ్ సూపర్వైజర్లు ఏఎన్ఎంలు సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఓపి రిజిస్ట్రేషన్‌ను సులువుగా చేసుకోవచ్చు

### - జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** రోగులు తమ చరవాణిలో అభా యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని ఓపి రిజిస్ట్రేషన్ ను సులువుగా చేసుకోవచ్చు అని గద్వాల జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రోగులు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చినప్పుడు ఓపి రిజిస్ట్రేషన్ కోసం క్యూలో నిలుచునే అవసరం లేకుండా ఈ యాప్ డౌన్ లోడ్ చేసుకుని క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకుని సంబంధిత వైద్యులతో చికిత్స పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. యాప్ డౌన్ లోడ్ చేసుకున్నాక చరవాణిలో ఆధార్ సంఖ్యతో రిజిస్టర్ అవ్వాలన్నారు. దాంతో వారికి ఒక యూనిక్ అభా సంఖ్య వస్తుందని చెప్పారు. అబా సంఖ్యతో తిరిగి ఆప్ లో లాగిన్ అయి క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే వెంటనే ఒక టోకెన్ నెంబర్ వస్తుందన్నారు. ఈ టోకెన్ నెంబర్ ను ఆసుపత్రిలోని ఓపి రిజిస్ట్రేషన్ కౌంటర్లో చెబితే వెంటనే సంబంధిత డాక్టర్ వద్దకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# ఎన్నికలను పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ కోయా శ్రీ హర్ష



**నారాయణపేట మేజర్‌న్యూస్:** ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించడం చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. కేటాయించిన పి.ఒలు సహాయ పిఓ, ఓ.పి.ఓలకు ఎన్నికల నిర్వహణ, ఈ .వి.యంలపై నారాయణపేట జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఒక్కో తరగతి గదిలో కొంత మంది పి.ఒ,సహాయ ఏ.పి.ఒ.ఓ.పి.ఓ లకు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ రోజున పాటించాల్సిన బాధ్యతలు, చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ అవగాహన కల్పించారు.అందరూ ఫారం 12ఏ ఇవ్వాలన్నారు.17సి పై బి. యల్.ఏ సంతకం తీసుకోవాలన్నారు.డబుల్ చెక్ చేసుకోవాలని,రెండు బ్యాలెట్ లు ఉన్నాయని తెలిపారు.హ్యాండ్ బుక్ చదుకోవాలి, మరియు మాక్ పోల్ నిర్వహించాలన్నారు.13 న ఉదయం 7నుండి సాయంత్రం 6 వరకు పోలింగ్ ఉంటుందన్నారు ఈ.వి.యం ల నిర్వహణ లో కానీ, వివిధ రకాల ఫారాలు నింపడంలో కానీ మరేదైనా చిన్న అనుమానం వచ్చినా ఇక్కడే మాస్టర్ ట్రైనర్ ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజున మాత్రం ఒక్క తప్పు జరగడానికి వీలు లేదని తెలిపారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు విధుల పట్ల కఠినంగా ఉండాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు వస్తె సెక్టోరియల్ అధికారులకు తెలియజేసి సహాయం పొందాలని సూచించారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ జరిగే విధానం ను తనికి చేశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్యే అనిరుధ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామానికి చెందిన బీఆరెస్ నాయకులు ఎస్ ఎం సి చైర్మన్ గోపాల్ యాదయ్య గౌడ్ గొర్ల నర్సింహులు అంకం పాండయ్య లతో పాటు గ్రామానికి చెందిన యువకులను ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పని చేస్తుంది అని అన్నారు.ఈ సందర్భంగా ఎంఎల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థిగా వంశీ చంద్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని ప్రధాన మంత్రిగా రాహుల్ గాంధీని చూడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మైనోద్దీన్ తానెం రాజు నాయకులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చేశారు.

# ఐజ పెద్దవాగు బ్రిడ్జిని ఓపెన్ చేయండి మహా ప్రభో





**ఐజ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పెద్దవాగు పై నిర్మాణం పూర్తి కానీ బ్రిడ్జిని తొందర ప్రారంభించాలంటూ సోమవారం అట్లపక్ష కమిటీ నాయకులు సుమారు 200 మంది జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ ఆఫీస్‌కు బయలుదేరారు. కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లకు వినతిపత్రం సమర్పించారు. అలాగే బ్రిడ్జి విషయమై ఏవో భద్రప్ప, ఏఈ ప్రతిభ, ను కలిశారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టేలా కచ్చితంగా ప్రకటన చేసి పూర్తి చేయాలని వారిని కోరారు దీనికి వారు టైం పడుతుందని దాటవేయడం చాలా దుర్మార్గమైన చర్యగా వారు వాపోయారు. ఆగ మేఘాల మీద మంచిగా వాడిని బ్రిడ్జిని పడగొట్టారు కానీ ఆర్అండ్‌బి విద్యుత్ శాఖ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో పనులు ఆగిపోయాయంటూ మండిపడ్డారు కనీస అవగాహన లేకుండా మరో దారి చూపకుండా, చివరి దశలో అప్రోచ్ పనులు చేయకుండా ఇలా చేయడం ప్రజలకు కష్టాలు తెచ్చిపెట్టిందని ఇది దారుణమైన పరిస్థితి అని అన్నారు. త్వరలో పూర్తి చేయకపోతే అఖిలపక్షి కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల అనంతరం ధర్నాలు నిరసనలతో పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతామని అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షలు చేస్తామంటూ వారితో తెలిపినట్లు అఖిలపక్ష నాయకులు అన్నారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజలు చాలా ఆగ్రహంగా ఉన్నారు. కాబట్టి వీలైనంత తొందరలో అధికారులు దర్శి పూర్తయ్యేలా చర్ల చేపట్టాలని కోరారు.

## కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాటు చేయనున్న లోక సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ జి.రవి నాయక్, జిల్లా ఎస్.పి.హర్షవర్ధన్‌తో కలిసి సోమవారం సందర్శించారు. ఈ కౌంటింగ్ కేంద్రంలో ఈ.వి.యం.లు భద్ర పర్చుటకు స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సి.సి. కెమెరాలు, భద్రతా ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపుకు కౌంటింగ్ హాళ్లలో ఏర్పాట్లు, కౌంటింగ్ కేంద్రంలో ఇతర ఏర్పాట్లు పరిశీలించి త్వరితగతిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను వారు ఆదేశించారు.వీరితో పాటు అసెంబ్లీ నియోజక వర్గాల ఏ.అర్. ఓ.లు ,ఇతర అధికారులు ఉన్నారు

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456